Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 180 విశాఖపట్నం, 28 ఏప్రియల్ 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

## పంచాయతీరాజ్‌పై సీఎం సమీక్ష



**తాడేపల్లి:** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ ఈ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, మహిళల స్వయం సాధికారిత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం లాంటి పలు పథకాల ద్వారా వారికి జీవనోపాధి కల్పించే మార్గాలను మరింత విస్తృతం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. చేయూత కింద అర్హత సాధించిన లబ్ధిదారులకు వరుసగా నాలుగేళ్ల పాటు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని సీఎం అన్నారు.

అలానే ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం పథకాల కింద కూడా నిర్ణయించిన వ్యవధి మేరకు క్రమం తప్పకుండా వారికి ఆర్థిక సహాయం అందుతుందని సీఎం అన్నారు. ఈ డబ్బు వారి జీవనోపాధికి ఉపయోగపడేలా ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకుల సహాయంతో స్వయం ఉపాధి మార్గాలను అమలు చేస్తోందని, దీన్ని మరింత విస్తృతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

లబ్ధిదారులకు పథకాన్ని అందుకునే మొదటి ఏడాదినుంచే వారిని స్వయం ఉపాధి మార్గాలవైపు మళ్లించే కార్యక్రమాలను మరింత పెంచాలని, దీనివల్ల గ్రామ స్థాయిలో సుస్థిర ఆర్థిక ప్రగతి దిశగా వేగంగా అడుగులు పడతాయన్న సీఎం. అర్హులైన మహిళల్లో మరింత అవగాహన కల్పించి బ్యాంకుల నుంచి కూడా రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించే మార్గాలను సమర్థవంతంగా కొనసాగించాలన్న సీఎం. మహిళలు తయారు చేస్తున్న వస్తువులు, ఉత్పాదనలకు సంబంధించి మంచి మార్కెట్ వ్యవస్థ ఉండాలన్న సీఎం. దీనికోసం బహుళజాతి కంపెనీలతో అనుసంధానం కావాలన్న సీఎం. 45-60 సంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళల సాధికారతే లక్ష్యంగా చేయూత పథకం. ఇప్పటివరకూ చేయూత పథకం ద్వారా 9 లక్షలమంది స్వయం ఉపాధి పొందుతున్నారని అధికారులు వెల్లడి.

హిందుస్తాన్ యూనీలీవర్, ఐటీసీ లిమిటెడ్, రిలయెన్స్, అజియో, జీవీకే, మహేంద్ర, కాలాగుడి, ఇర్మా, నైనా, పీ అండ్ జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఇప్పటికే ఒప్పందాలు జరిగాయన్న అధికారులు. ఈ కార్యక్రమం ద్వారా చేయూత మహిళా మార్టు, వస్త్ర, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, లేస్ పార్కు, ఇ-కామర్స్, ఇ-మిర్చ, బ్యాక్ యార్డు పౌల్ట్రీ, ఆనియన్ సోలార్ డ్రయ్యర్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపిన అధికారులు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్ ధర కంటే తక్కువకే అందించాలన్న (మిగతా 2లో)

## ప్లాస్టిక్‌పై కమిషనర్ కన్నెర్ర

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచాన్నే పీడిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రతినిధులు, ప్లాస్టిక్ హోల్ సేల్, రిటైల్ డీలర్స్, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోస్, సూపర్ మార్కెట్లు తదితర వ్యాపారస్తులతో నిషేధిత ప్లాస్టిక్ నియంత్రణ చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,



భావితరాలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు అందరి (మిగతా 2లో)


## యూజర్ ఫ్రెండ్లీగా డా. విఎస్ కృష్ణ గ్రంధాలయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని డాక్టర్ వి.ఎస్ కృష్ణ గ్రంధాలయాన్ని మరింత బలోపేతం చేస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో గ్రంధాలయంలో వినియోగానికి నూతనంగా అందుబాటులోకి వచ్చిన సోల్ 3.0 వెర్షన్ సాఫ్ట్‌వేర్‌ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు, పరిశోధకులకు, ఆచార్యులకు మరింత ఉపయుక్తంగా గ్రంధాలయ సేవలు ఉండే విధంగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. యూజర్ ఫ్రెండ్లీగా గ్రంధాలయం మార్పు చేయాలన్నారు. రానున్న రెండు నెలల కాలంలో గ్రంధాలయాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించి, మరిన్ని సమర్ధవంతమైన సేవలు అందించే దిశగా సిద్ధం చేస్తామన్నారు. తాళపత్రాల డిజిటలైజేషన్, శోధ్‌గంగలో 8వస్థానం సాధించడం వర్సిటీ ప్రతిష్టను జాతీయ స్థాయిలో పెంచాయన్నారు. దీనికి కృషిచేసిన గ్రంధాలయాధికారి ఆచార్య వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. చరిత్ర, ఆర్కియాలజీ విభాగాలలో ఉన్న తాళపత్రాలను సైతం గ్రంధాలయం తీసుకుని డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. దీని వలన సాంప్రదాయ ప్రాచీన ప్రాంతీయ బాషలో ఉన్న జ్ఞానాన్ని పరిరక్షించడం జరుగుతోందన్నారు. గ్రంధాలయానికి నూతనంగా వంద కంప్యూటర్లను సైతం అందిస్తామన్నారు. విభాగాలలో ఉన్న గ్రంధాలయాల నిర్వహణ సైతం పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని గ్రంధాలయ సిబ్బందికి (మిగతా 2లో)

DISTRICT MANAGERS
Visakha Samacharam
Telugu Daily
is looking for dynamic persons
Who can appoint
ADVERTISEMENT FRANCHISES
& STAFF REPORTERS
at all the major cities in combined
VISAKHAPATNAM,
VIZIANAGARAM,
SRIKAKULAM,
EAST and WEST
Godavari Districts.
Salary @ Rs.20,000/-
plus perks.
Call 8247526179.



# విశాఖ సమాచారమ్

శుక్రవారం 28-04-2023


## జయంతి నివాళి

తెలుగు భాషను మహెూన్నతంగా తన రచనలలో వాడుకుని రచనా వ్యాసంగాన్ని కొనసాగించిన గొప్ప భాషాభిమాని శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి. కందుకూరి నుంచి వస్తువునూ, గురజాడ నుంచి ప్రక్రియనూ, గిడుగు వారి నుంచి వాడుక భాషనూ గ్రహించి అసామాన్య రీతిలో తెలుగు మకరందాలు అందించాయి శ్రీపాద గ్రంథాలు. వైదిక విద్యను అభ్యసించి సాహిత్యాధ్యయనం చేసిన శ్రీపాద వారు తన 13వ ఏటనే రచనలకు శ్రీకారం చుట్టారు. 1920లో రాయవరం లో ప్రబుద్ధాంధ్ర అనే సంస్కృత పత్రిక ఆరంభించారు. వాడుక భాషలోనే వచనరచనల మాసపత్రికగా కొంతకాలం నిర్వ హించారు. కళాభివర్ధని అనే నాటక సమాజం కూడా స్థాపించి పలు నాటకాల్లో నటించారు. ఐతే శ్రీపాద వారు కథా రచనలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. తెలుగుదనం పరిమళించే 75 కథలతో పాటు పలు రేడియో నాటికలు, వచనరచనలు, ఆయుర్వేద వైద్య గ్రంథాలు రచించి తన ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల విద్యార్థుల కోసం వసంత వాచకం పుస్తకాలు రాశారు. వాల్మీకి రామాయణం గ్రంథాన్ని తొలిసారిగా వాడుక తెలుగు భాషలోకి తెచ్చిన ఘనత శ్రీపాద వారిదే. తన స్వీయ చరిత్ర అనుభవాలు జ్ఞాపకాలు గొప్ప ఆహ్లాదకరమైన రచన అని పండితులు రచయితలు ప్రశంసించారు. తెలుగువారి సాహిత్య సాంస్కృతిక సామాజిక విషయాలకు అద్దం పడుతుంది ఈ శ్రీపాద స్వీయ అనుభవాల రచన. ఈయన కథలలో ఎక్కువగా ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన బ్రాహ్మణ కుటుంబ సమస్యల చిత్రణ ఉంటుంది. దళిత జీవన స్థితిగతులు కూడా తన రచనలలో గోచరిస్తాయి. శ్రీపాద వారికి రాజమండ్రిలో కవి విశ్వనాథ అధ్యక్షతన షష్టిపూర్తి సన్మానం, విశాఖపట్నంలో తెన్నేటి అధ్యక్షతన కనకాభిషేకం జరిగాయి. ఇంత గొప్ప పేరు పొందిన రచయిత తన జీవన చరమాంకంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ అనారోగ్యానికి గురై తన 70వ ఏట రాజమండ్రిలో 1961 ఫిబ్రవరి 25న మరణించారు. తూర్పు గోదావరి జిల్లా పొలమూరు లో 1891 ఏప్రిల్ ఏప్రిల్ 23న జన్మించారు. అసలు సిసలైన తెలుగు రచయితగా పేరు పొందిన శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారికి 132వ జయంతి నివాళి.

## అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతుల బాధలు ప్రభుత్వానికి పట్టవా ?



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇటీవల కురిసినఅకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతుల బాధలు ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని అనకాపల్లి వ్యవసాయ దారుల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్, బొట్ట చిన్ని యాదవ్ ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావుగారినివాసంలో గురువారం సమావేశమయ్యారు , సమావేశంలో అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ అల్ల ప్రవీణ్ కుమార్, మత్స్య కారుల సంఘం నాయకులు వాసుపల్లి తాతయ్యలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు. ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ,రైతులకు పంట పొలాలకు పంట కాలువలు ద్వారా సాగునీరు అందించే పంట కాలువలు అన్ని పూర్తిగా సిల్టు తో కూరుకు పోవడం వలన పంటకాలవులకు పూర్తి స్థాయిలో నీరు రాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ,రైతులకు నీరు అందించే గ్రోయన్స్ పూర్తిగా శిథిలమైపోయాయని, గ్రోయన్స్ ను బాగు చేయడానికి ప్రభుత్వం ఎటువంటి నిధులను విడుదల చేయకపోవడం దారుణమని అన్నారు, ఈ మధ్య కురిసిన అకాల వర్షాలకు సుమారు 500 ఎకరాల వాణిజ్య పంటల రైతులు నష్టపోయారు అని,నువ్వులు టమోటా ప్రొద్దు తిరుగుడుపువ్వు మొక్కజొన్న రైతులు పూర్తిగా పంటలు నష్టపోయారు. ఈ నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి నష్టపరహారం చెల్లించలేదు. అనకాపల్లి ఆవకండం మునగపాక మండలం అనకాపల్లి మండలం కసింకోట మండలం రైతులు నష్టపరిహారం రాక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రజా ప్రతినిధులు స్పందించి ఆర్డీవోతో వ్యవసాయ అధికారులతో మాట్లాడి రైతులకు నష్టపరహారం వచ్చే విధంగా కృషి చెయ్యాలని ప్రభుత్వానికి అధికార పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నామనీ తెలిపారు.

## ఘనంగా సీతారాముల ఊంజల సేవ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవాలయం లో వెలిసిన శ్రీరామ మందిరంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారాములకు శ్రీ గౌరీ సేవా సంఘం కార్యదర్శి బుద్ధ రమణాజీ దంపతులచే ఊంజల్ సేవ నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి శ్రీ గౌరీ సేవా సంఘం కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ మరియు వేద పండితులు శ్రీ గౌరీ గీతా మహిళా మండలి భక్తులు పాల్గొన్నారు.

## పరవాడ మండలంలో మంత్రి అమర్నాథ్ పర్యటన



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ. మండలంలో శుక్రవారం మంత్రి అమర్నాథ్ పర్యటించనున్నారు. తానాం గ్రామంలో సుమారు రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభో త్సవ, శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఐ.టి శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్, పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ , మరియు అనకాపల్లి ఎంపీ డాఎం భీసెట్టి వెంకట సత్యవతి ,ఎమ్మెల్సీ వరుదు కల్యాణి విచ్చేయుచున్నారు.. అలాగే మైలాన్ కంపెనీ వారి నిధులు సుమారు ఒక కోటి పదిహేను లక్షల రూపాయలు నిధులతో నిర్మించిన కమ్యూనిటీహాలు భవనానికి ప్రారంభోత్సవం మరియు జలజీవన్ మిషన్ లో భాగంగా తొంబై లక్షల రూపాయలు నిధులతో నిర్మించబోయే రక్షిత మంచినీటి వాటర్ టాంక్ కి శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు జడ్పిటిసి పిఎస్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలా వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ ,వైస్ ఎంపీపీలు బంధం నాగేష్, బూస అప్పలరాజు , సర్పంచ్ లు,ఎంపీటీసీ లు హాజరు కానున్నారు..కావున వైసిపి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీ లు, ముఖ్య నాయకులు, నామినేటెడ్ పదవులు లో ఉన్నవారు, కార్యకర్తలు,అధికారులు,సచివాలయ కన్వీనర్లు,గృహసారదులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజు కోరారు.

## ఆసుపత్రి కార్యవర్గం కమిటీ సమావేశం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తగరంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు , మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అధ్యక్షతన గురువారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై, కార్యవర్గ సభ్యులు ఆసుపత్రి సిబ్బంది సర్పంచ్ ఎంపీటీసీ లతో చర్చించారు. ఈ సమావేశంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పలు సమస్యలపై సలహాలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా ఆసుపత్రి ఆవరణ స్థలంలో వర్షం వస్తే వర్షపు నీరు నిలువ ఉండిపోతుంది అని మట్టి ఫిల్లింగ్ చేసి నీరు నిల్వ ఉండకుండా చేయాలని, ఆపరేషన్ థియేటర్ ,ఆసుపత్రి మొత్తం చెదల నివారణ కోసం పేస్టు కంట్రోల్ చేయాలని, దోమలు రాకుండా కిటికీలుకి మెస్సలు ఏర్పాటు చేయాలని అలాగే పేషెంట్స్ ఉండే రూమ్ కి ఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎంపీపీ సూరిబాబు వార్డులో ఉన్న పేషెంట్స్ ని ఆస్పత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు . కార్యక్రమంలో ఎంపీడీవో కే ధర్మారావు, డాక్టర్ రమేష్ నాయుడు, తగరంపూడి సర్పంచ్ యాదిగిరి అప్పారావు సీతానగరం సర్పంచ్ సుంకర చంటిబాబు,జంపన శివాజీ వర్మ ఆంధ్ర ప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, బోర్డు మెంబర్లు వైసిపి నాయకులు ఆసుపత్రి సిబ్బంది సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ మహర్షి కృషి, పట్టుదల ఆదర్శం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కార్యక్రమాన్ని మొదలుపెట్టినప్పుడు విజయం సాధించే వరకు కృషి పట్టుదలతో పని చేయాలని భగీరథ మహర్షి నుంచి మనం తెలుసు కోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథ జయంతి కార్యక్రమంలో ఆయన జ్యోతి వెలిగించి భగీరథ మహర్షికి అంజలి ఘటించారు. భగీరథుడు తపస్సు తో పాటు ఎన్నో ప్రయత్నాలు చేసి గంగను భూమికి తీసుకు వచ్చారని తెలియజేశారు. అదే స్ఫూర్తితో సమాజానికి మేలు చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ప్రభుత్వం వెనుకబడిన వర్గాల వారి కోసం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. సగర కుల యువత అభివృద్ధికి వృత్తి విద్య శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను పొంది అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రం రాజేష్ కుమార్ మాట్లాడుతూ భగీరథుని వృత్తాంతాన్ని వివరించారు. సగర కులాన్ని బీసీ-డీ నుండి బీసీ-ఏ కు మార్పు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. వెంకటరమణ, వైస్ జడ్పీపి బీశెట్టి వరాహ సత్యవతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కే. రాజేశ్వరి, ఉమ్మడి విశాఖ జిల్లా సగర సంఘ అధ్యక్షులు గుర్రం నూకరాజు, సగర నాయకులు నక్కా రాంబాబు, నక్కా పెంటయ్య గుర్రం నాగరాజు ఏబిసిడబ్ల్యూఓ లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ గొర్లి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలంలో గల కూండ్రం సచివాలయ పరిధిలోనీ కొత్తూరు సెక్టార్ సంబంధించి కూండ్రం-1 అంగన్వాడి సెంటర్ ను అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో అంగన్వాడి వర్కర్ మెనూ పాటించకుండా వంట చేశారు. అలాగే గర్భిణీ , బాలింతలకు సంబంధించి హాజరు పట్టీలో నాలుగు రోజులుగా హజరు నమోదు చేయకుండా ఉన్న కారణంగా, విధి నిర్వహణ లో నిర్లక్ష్యం వహించినందుకు చర్యలు తీసుకోవాలని అంగన్వాడి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి పొరపాట్లు మళ్ళీ జరగకుండా చూడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే ధర్మారావు, ఏసీడిపిఓ శశికళ, కూండ్రం వైఎస్ఆర్సిపి నాయకులు సేనాపతి పెంటారావు,యలమంచిలి చిన రమణ, కనుబుడ్డి శంకరరావు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా సాంఘిక సంక్షేమ భవనాలు ప్రారంభం



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 74, 75 వ వార్డులలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహలా పునః నిర్మాణ భవనాలను ఆధునిక హంగులతో కోరమండల్ సిఎస్ఆర్ నిధులతో తీర్చిదిద్ది గురువారం ఆయా వార్డుల కార్పొరేటర్లు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి, పులి లక్ష్మీబాయి ఆధ్వర్యంలో శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ డా మల్లికార్జున రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల వసతి గృహాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించి ఆధునిక హంగులతో తీర్చిదిద్దిన కోరమండల్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. కోరమండల్ సి ఎస్ ఆర్ సేవలు ఇక్కడితో ఆగిపోకుండా మరింత నిధులు కేటాయించి మరింత అభివృద్ధికి సహకరించాలని కోరమండల్ సి ఎస్ ఆర్ ప్రతినిధులకు సూచించారు. వార్డులో సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ వార్డు అభివృద్ధికి పాటుపడుతున్న కార్పొరేటర్ వంశీ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు వైద్యానికి తొలి ప్రాధాన్యతకు పెద్దపేట వేస్తోందన్నారు. కార్పొరేటర్ వంశీ రెడ్డి మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రపంచంలో కార్పొరేట్ పాఠశాల విద్యార్థులతో పోటీపడుతున్నారంటే అది కేవలం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి ఫలితమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, వార్డెన్ అలివేలుమంగా, వార్డు అధ్యక్షులు ఎన్ వై నాయుడు, బాలికల వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ స్కూల్లో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు

గాజువాక, (విశాఖ సమాచారమ్): ప్రజలకు ఆధార్ సేవలు అందించాలని ఉద్దేశంతో వినాయక్ నగర్. vuda కాలనీ. ఆదర్శ్ స్కూల్ యాజమాన్యం ఏర్పాటుచేసిన ఆధార సహాయ కేంద్రాన్ని గాజువాక మాజీ శాసనసభ్యులు విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు. ఆదర్శ్ స్కూల్లో నేడు. ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు స్వచ్ఛందంగా ఆదర్శ్ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని



వినియోగించుకోవాలని కోరారు. ఆదర్శ్ స్కూల్ ప్రిన్సిపల్. k.s.s.ch.v. మహాలక్ష్మి. మరియు గాజువాక నియోజవర్గం తెలుగు దేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. గాజువాకనియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బలగ బాలు నాయుడు. విశాఖ పార్లమెంటరీ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు. నేమాని జగన్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా 20 రోజులు పాటు కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతామని ఆదర్శ స్కూల్ యాజమాన్యం తెలిపింది.

# సమగ్ర భూ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు భూహక్కు పత్రాల పంపిణీ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకానికి సంబంధించి చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ జి. సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్ ఇలక్కియ, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. జిల్లాలో భూహక్కు పత్రాల పంపిణీ, రీ సర్వే పురోగతి, రీ సర్వే పై స్పందనలో వస్తున్న అర్జీలు..వాటి పరిష్కారం వంటి అంశాలపై సీసీఎల్ఏ కలెక్టర్లతో చర్చించారు. జిల్లా జిల్లాకు సంబంధించి ల్యాండ్ పార్శిల్ మ్యాప్ లు(ఎల్పీఎం) సీసీఎల్ఏ కార్యాలయం పంపించడం జరిగిందని జిల్లా కలెక్టరు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా చేపట్టిన సమగ్ర భూ సర్వేకు సంబంధించి జిల్లాలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ఇంకా మిగిలిన రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో అధికారులు సమన్వయం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అనుగుణంగా సర్వే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీధర్ రెడ్డి, ఏడి సర్వే బి. లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కోడికత్తి కేసులో కీలక పరిణామం!



2018లో అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై విశాఖ విమానాశ్రయంలో కోడికత్తి తో శ్రీనివాసరావు అనే వ్యక్తి దాడి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసులో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.

కోడికత్తి కేసులో విచారణను మే 10వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. నిందితుడు శ్రీనివాస్ ను రాజమండ్రి జైలు నుంచి వీడియో కాల్ ద్వారా ఎన్ఐఏ కోర్టు విచారించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని గతంలో సీఎం జగన్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తాను వస్తే ప్రజా జీవితానికి ఇబ్బంది కలుగుతుందని పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేయాల్సి వస్తుందని జగన్ తన పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అడ్వకేట్ కమిషనర్ ను నియమించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ చేపట్టాలని అభ్యర్థించిన సంగతి తెలిసిందే.

అయితే ఈ కేసును ప్రస్తుతం విచారిస్తున్న విజయవాడ ఎంఎస్జే కోర్టు/రెండో ఏడీజే న్యాయాధికారి శ్రీనివాస ఆంజనేయమూర్తిని అక్కడ నుంచి తప్పించి కొద్ది రోజుల క్రితం కడపకు బదిలీ చేశారు. శ్రీనివాస ఆంజనేయ మూర్తిని కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. ఆయన స్థానంలో విజయవాడ మూడో ఏడీజే కోర్టు జడ్జి ఎ.సత్యానంద్ వచ్చారు. ఈ రోజు కీలకమైన విచారణ జరుగుతుందని భావించినప్పటికీ.. తాత్కాలిక న్యాయమూర్తి కావడం.. పూర్తి స్థాయిలో బాధ్యతలు స్వీకరించకపోవడంతో కేసును వాయిదా వేశారు.

కాగా ప్రధానంగా సీఎం జగన్ రెండు పిటిషన్లు దాఖలు చేశారు. తాను కోర్టుకు హాజరు కాలేనని పేర్కొంటూ ఒక పిటిషన్.. దానికి సంబంధించి అడ్వకేట్ కమిషనర్ ను ఏర్పాటు చేసి విచారించాలని కోరారు. దీని పై ఇప్పటికే నిందితుడి తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు.

అలాగే జగన్ రెండో పిటిషన్ ను కూడ దాఖలు చేశారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పూర్తి స్థాయిలో దీనికి సంబంధించి విచారణ జరపలేదని పూర్తి స్థాయిలో మరొకసారి ఈ కేసు పై విచారణ జరపాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ రెండు పిటిషన్ల పై ఏప్రిల్ 27న విచారణ జరుగుతుందని భావించారు.

అయితే ఈ కేసు విచారణ చేసిన న్యాయమూర్తి ఆంజనేయమూర్తి పదోన్నతి పై కడప జిల్లా కోర్టుకు బదిలీ అయిన నేపథ్యంలో ఆ స్థానంలో వచ్చిన తాత్కాలిక న్యాయమూర్తి.. పూర్తి స్థాయిలో బాధ్యతలు స్వీకరించిన తర్వాత విచారిస్తానని పేర్కొంటూ కేసును మే 10వ తేదీకి వాయిదా వేశారు.

కాగా ప్రస్తుతం జగన్ పై కోడి కత్తితో దాడి చేసిన కేసు విజయవాడలోని ఎన్ఐ కోర్టులో విచారణ జరుగుతోంది. జగన్ పై దాడికి సంబంధించి కుట్ర కోణం ఏమీ లేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కొద్ది రోజుల క్రితం తేల్చిన సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని కోర్టుకు నివేదించింది. ఇక ఈ కేసులో దర్యాప్తు చేయడానికి ఏమీ లేదని తెలిపింది. జగన్ పై దాడి చేస్తే ఆయనకు సానుభూతి వస్తుందనే దాడి చేశానని నిందితుడు తెలిపాడని పేర్కొంది. టీడీపీ నేతలకో మరొకరికో జగన్ పై దాడి కేసుతో సంబంధం లేదని ఎన్ఐఏ తేల్చింది. అన్ని అంశాలను పరిశీలించామని.. ఇందులో ఎలాంటి కుట్ర కోణం లేదని కోర్టుకు నివేదించింది.

# జగన్ సర్కార్ మరో కీలక నిర్ణయం- ఆన్ లైన్లో ఏపీ స్కూల్ టెక్ట్స్ బుక్స్



ఏపీలో వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న విద్యాసంస్కరణల్లో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే విద్యావ్యవస్థలో చేపడుతున్న మార్పుల్లో భాగంగా విద్యార్థులకు విద్యను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తున్న ప్రభుత్వం.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి పాఠ్యపుస్తకాలను సైతం ఆన్ లైన్లో అందుబాటులోకి తెస్తోంది. ప్రభుత్వం ఇచ్చే పాఠ్యపుస్తకాలు ఆలస్యమైనా, పోగొట్టుకున్నా ఆన్ లైన్లోకి వెళ్లి వీటిని చదువుకునేందుకు వీలు కల్పిస్తోంది.

ఏపీలో ఇకపై ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకూ పాఠ్యపుస్తకాల్ని ఆన్ లైన్లో అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిన్న విజయవాడలో ఇంటర్ ఫలితాల ప్రకటన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఆన్ లైన్లో విద్యామంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. ఇందులో భాగంగా అన్ని స్కూల్ టెక్స్ట్ బుక్స్ ను ఇకపై పీడీఎఫ్ రూపంలో వెబ్ సైట్లో అందుబాటులోకి తెచ్చారు. దీంతో విద్యార్థులు వీటిని సునాయాసంగా వాడుకునేందుకు వీలు కలుగుతోంది.

ఏపీలో ప్రస్తుతం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకూ మొత్తం 373 పాఠ్యపుస్తకాలు ఉండగా.. వాటిలో 350 పుస్తకాలను ఇలా ఆన్ లైన్లో అందుబాటులోకి తెచ్చారు. మిగతా పాఠ్యపుస్తకాలను కూడా త్వరలో పీడీఎఫ్ రూపంలో అప్ లోడ్ చేస్తారు. అయితే వీటిని వాడుకునే విషయంలో ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టింది. దీని ప్రకారం ఈ పాఠ్యపుస్తకాలను విద్యార్థులు వ్యక్తిగతంగా వాడుకునేందుకు మాత్రమే అనుమతిస్తారు.

ఆన్ లైన్లో పెట్టిన పీడీఎఫ్ పాఠ్య పుస్తకాలను కేవలం విద్యార్థుల వ్యక్తిగత అవసరాల కోసమే ఉపయోగించుకోవాలని, వీటిని ముద్రించి , మార్కెట్ లో విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని విద్యామంత్రి బొత్స సత్యనారాయణ హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 42 లక్షల మందికి ఉచితంగానూ , ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న సుమారు 28 లక్షల మందికి విక్రయ పద్ధతిన పాఠ్యపుస్తకాలను సమకూరుస్తున్నామని చెప్పారు.

ఏపీ ప్రభుత్వం ఆన్ లైన్లో ఉంచిన పాఠ్యపుస్తకాలను ఎలా వాడుకోవాలన్న దానిపైనా వివరాలను ప్రభుత్వం ప్రకటించింది. దీని ప్రకారం ఈ పాఠ్యపుస్తకాలన్నిటినీ %ఫ్ర్జాం://ఎంవఋజా.స్త్రశీజ.ఙఅ% వెబ్ సైట్ ద్వారా ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. వ్యాపార నిమిత్తం ప్రచురించడాన్ని మాత్రం నిషేధించారు. ఈ ఆన్ లైన్ పీడీఎఫ్ పుస్తకాల్ని అక్రమంగా ముద్రించినా, అమ్మినా, మార్పులు చేర్పులు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించంది.

# మహర్షి భగీరథుని జయంతి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** మహర్షి భగీరథ జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ నగరం 9వ డివిజన్లోని గుడారిగుంట, సగరుల రామాలయం వద్ద ఉన్న శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి కాకినాడ ఎంపీ వంగాగీత, జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా, కాకినాడ గ్రామీణ, పట్టణం శాసనసభ్యులు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సగర సంఘ ప్రతినిధులు ఇతర ప్రజాప్రతినిధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మహర్షి భగీరథుని సంకల్ప బలం, పట్టుదల ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, పవిత్ర గంగను దివి నుంచి భువికి తీసుకొచ్చిన మహర్షి భగీరథుని దీక్షాదక్షతను ఈ సందర్భంగా ఎంపీ, కలెక్టరు, ఎమ్మెల్యేలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి.సత్యరమేష్, బీసీ కార్పొరేషన్ ఈడి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, సగర సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయం

మన గుడి : నెం 436
పశ్చిమ గోదావరి జిల్లా : మద్ది
శ్రీ మద్ది ఆంజనేయ ఆలయం

హనుమంతుడికి రాముడంటే ఎంత ఇష్టమో తనను శరణువేడిన భక్తులకన్నా అంతే ప్రీతి.తలచినంతనే భక్తులను కష్టాలనుండి గట్టెక్కిస్తాడు .వాయునందనున్ని భక్తితో కొలవలే గాని అసురులనైన అక్కున చేర్చుకుంటాడు.

దీనికి నిదర్శనమే గురువాయి గూడెంలో వెలిసిన మద్ది ఆంజనేయ స్వామి క్షేత్రం.

ఓ అసుర భక్తుడి కోరిక మన్నించిన స్వామి అక్కడే ఓ చెట్టు తొర్రలో స్వయంబుగా వెలిశాడు.

**ఇది స్వయంభూ క్షేత్రం.**

ఈ క్షేత్రంలో స్వామిహనుమ కుడి చేతిలో గద, ఎడమ చేతిలో అరటిపండు ఉండి అడుగు ముందుకు వేసినట్టు ఉండటం విశేషం.

గద భక్తునికి అభయం, అరటిపండు ఫలప్రదం, ముందుకు వేసే అడుగు తక్షణ అనుగ్రహం ఇచ్చే అంశాలుగా భక్తుల అనుభవం.

స్వామి శిరస్సుపై ఐదు శిరస్సుల సర్పరాజంగా మద్దిచెట్టు తొర్ర. భక్తుల పాలిట కొంగుబంగారం మద్ది హనుమ.

**స్థలపురాణం**

లంకలో ఉన్నవాళ్లందరూ రాక్షసులు కాదు. రావణుడి చర్యలను వ్యతిరేకించిన విభీషణుడి గురించి మాత్రమే అందరికీ తెలుసు. కానీ రావణుడి సేనలోని మధ్వాసురుడనే రాక్షసుడు మాత్రం తాను కత్తి పట్టను, జీవ హింస చేయననేవాడు. దీంతో రావణుడు అతడిపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేసేవాడు. వీటికి తోడు ఆధ్యాత్మిక చింతనతో ఉంటే శివుడి చెంతకు చేరుకుంటామని ప్రతి ఒక్కరికీ హితబోధ చేసేవాడు. సీత జాడ వెదుక్కొంటూ లంకలోకి ప్రవేశించిన హనుమంతుడి విధేయతను మెచ్చిన మధ్వాసురుడు అతడికి వీరభక్తుడిగా మారిపోయాడు. నిరంతరం హనుమాన్ నామాన్ని జపించేవాడు. రామరావణ యుద్ధం ఖాయమవడంతో అందులో పాల్గోవాలని మధ్వాసురుడుకి పిలుపొచ్చింది. దీంతో ఏంచేయాలో పాలుపోక అస్త్ర సన్యాసం చేసి, హనుమంతుడి నామాన్ని ఉచ్చిరిస్తూ ఆత్మత్యాగం చేశాడు.

ద్వాపర యుగంలోనూ మళ్లీ మధ్వికుడిగా జన్మించిన మధ్వాసురుడు దురదృష్టవశాత్తు కౌరవుల తరపున పోరాడాల్సి వచ్చింది. కురుక్షేత్రంలో అర్జునుడి రథంపై ఉన్న ఆంజనేయుడి జెండాను చూసి గత జన్మ గుర్తుకొచ్చి ప్రాణత్యాగం చేశాడు.

**కలియుగంలో :**

కలిలో మద్వుడు అనే పేరుతో జన్మించి హనుమ అనుగ్రహం కోసం తపస్సు చేయాలన్న సంకల్పంతో ఎర్రకాలువ ఒడ్డున కుటీరం ఏర్పాటు చేసుకుని ప్రతీ దినం కాలువలో దిగి స్నానం చరించి ఇలా ఎన్నో ఏళ్ళు తపస్సు చేస్తున్న సందర్భంలో ఒకరోజు రోజూ లాగునే ఎర్రకాలువలో ఉదయం స్నానం చేసి పైకి వస్తున్న క్రమంలో జారి పడబోయినపుడు, ఎవరో ఆపినట్టు ఆగిపోయారు.

ఒక కోతి చేయి అందించి పడకుండా ఆ క్షణంలో ఆపింది. అంతేకాక ఒక ఫలం ఇచ్చి వెళ్ళింది.

అప్పటి నుంచి రోజూ ఆ వానరం వచ్చి సపర్యలు చేయడం, పండు ఇవ్వడంతో నీ రుణం ఎలా తీర్చుకోవాలి, నీవు ఎవరో నాకు తెలియదు, నాపై ఎందుకింత ప్రేమని మద్యుడు అడిగాడు. దీంతో వానర రూపంలో ఉన్న ఆంజనేయుడు ఆయనకు దర్శనం ఇచ్చాడు. దీనికి పులకించి ఇన్నాళ్లు మీతో సపర్యలు చేయించుకున్నానా ! అని నేను పాపాత్ముడను, జీవించి ఉండుట అనవసరం అని విలపించి బాధపడిన సందర్భంలో స్వామి హనుమ ప్రత్యక్షమై మద్వా ఇందులో నీ తప్పు ఎంతమాత్రమూ లేదు, నీ స్వామి భక్తికి మెచ్చి నేనే నీకు సపర్యలు చేశాను.

ఏమి వరం కావాలో కోరుకోమనగా మీరు ఎల్లప్పుడూ నా చెంతే ఉండాలి స్వామి అని మద్వమహర్షి కోరగా మద్వా నీవు అర్జున వృక్షానివై (తెల్లమద్దిచెట్టు)ఇక్కడ అవతరించు.

నేను సమీపంలో శిలరూపంలో ఎక్కడ లేనివిధంగా ఒక చేతిలో ఫలం మరో చేతిలో గదతో వెలుస్తాను. మన ఇద్దరి పేర్లు కలిసివచ్చేలా మద్ది ఆంజనేయస్వామిగా భక్తులు పిలుస్తారు అని అనుగ్రహించాడు.

**హనుమద్ దీక్షలు:**

ప్రతీ సంవత్సరం భక్తులు హనుమద్ దీక్షలు మండల కాలం చేసి స్వామి సన్నిధిలో హనుమద్ వ్రతం రోజు ఇరుముడి సమర్పిస్తారు.ఈ రీతిగా ముందుగా దీక్షా స్వీకారం చేసి హనుమ కృపతో దీక్షను భక్తితో పూర్తిచేస్తారు.

**ప్రదక్షిణలు:**

స్వామి హనుమ సన్నిధిలో ప్రదక్షిణలు విశేషంగా భక్తులు ఆచరించే ధార్మిక విధి. వివాహం కానివారు,వైవాహిక బంధం లో ఇబ్బందులు ఉన్నవారు,ఆర్థిక ఇబ్బందులు,వ్యాపారం లో నష్టాలు,ఉద్యోగంలో ఉన్నతి లేనివారు ఇలా ఒకటేమిటి అనేక ఈతిబాధలు ఉండి ఏ పని చేసినా కలిసిరాని వారు ముందుగా స్వామిని దర్శించి తమ కోరికను స్వామికి మనస్సులో విన్నవించి 7 మంగళవారాలు 108 చొప్పున ప్రదక్షిణలు చేసి వారి కోరిక యొక్క తీవ్రతను బట్టి అర్చకస్వాములు సూచించిన విధంగా కొన్నివారాలు ప్రదక్షిణలు చేసి కోరిక తీరిన తర్వాత 108 ప్రదక్షిణలు చేయడం ఇక్కడి భక్తుల నిత్యఅనుభవం.

శనిదోషాలు,గ్రహదోషాలు నివారణకు శనివారం పూజ ఇక్కడి విశేషం. అంగారక, రాహు దోషాలు తో పాటు ఎటువంటి దోషాలు అయినా స్వామి పూజలో తొలగుతాయి అన్నది భక్తుల నమ్మిక.

సువర్చలా హనుమ కల్యాణం ప్రతీ నెలా పూర్వాభాద్ర నక్షత్రం రోజు, పంచామృతాభిషేకం ప్రతీ శనివారం, 108 బంగారు తామలపాకుల పూజ ప్రతీ మంగళ, శుక్ర, శనివారాల్లో, 108 వెండి తమలపాకుల పూజ ప్రతీ మంగళ, శుక్ర, శనివారాల్లో, ఇంకా నిత్యపూజలు, విశేష పర్వదినాల్లో ప్రత్యేకపూజలు, అష్టోత్తర సేవ జరుగుతాయి.

ఏలూరు నుంచి 50 కిలోమీటర్లు, రాజమండ్రి నుంచి 70 కిమీ దూరం


Flu Alert H3N2 ఇన్ఫ్లూయెంజా

♦ కోవిడ్-19లాగా ఉంటుంది.
♦ ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది.
ఇన్ఫ్లూయంజా-ఎ సబ్‌టైప్ H3N2

లక్షణాలు
♦ గొంతునొప్పి
♦ జ్వరం 3-5 రోజులు
♦ దగ్గు 3 వారాలు
♦ ఆయాసం (కొద్దిమందిలో)
♦ చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :
♦ హ్యాండ్‌వాష్
♦ ఫేస్‌మాస్క్
♦ గుంపులకు దూరంగా ఉండాలి.
♦ తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
♦ ఎక్కువ నీరు తాగాలి.
♦ జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెటమాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.

చేయకూడనివి
♦ షేక్‌హ్యాండ్ ఇవ్వరాదు.
♦ పబ్లిక్‌లో ఉమ్మివేయరాదు.
♦ యాంటిబయాటిక్స్ & మెడిసిన్
డాక్టర్‌ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు
ఫోన్స్:9705432038, 7000164898, 8885834586

# అరకులో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకు లోయలో మే ఒకటి రెండు మూడు తారీకుల్లో జరగబోయే శ్రీ శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవాలకు గౌరవనీయులైన అరకు శాసనసభ్యులు శెట్టి పాల్గొన్న గారు చేతుల మీదగా గోడ పత్రికలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే ఈ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగాలని ఈ మహోత్సవాలకు అందరూ సహకరించాలని ఆయన అన్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తారని పోలీసు వారిని కోరడం కూడా జరిగిందన్నారు ఈ ఉత్సవాలకు అనేక సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొని అందరూ కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన అన్నారు.

# జెడ్పీ పరిధిలో నలుగురికి కారుణ్య నియామకాలు

## ఉత్తర్వులు అందజేసిన చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం:** జిల్లాపరిషత్ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన నలుగురు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేస్తూ జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గురువారం వారికి నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ నలుగురినీ కార్యాలయ సహాయకులుగా విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో నియమించారు.

విజయనగరం జిల్లాకు సంబంధించి తాడ్డి ఉషను ఎస్.కోట మండలం ధర్మవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలోను, గొడబ అఖిల్‌ను జామి మండల పరిషత్ కార్యాలయంలో సహాయకులుగా నియమించారు.

పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి చోడిపల్లి సంజయ కుమార్‌ను జియ్యమ్మవలస మండలపరిషత్ కార్యాలయంలో, మామిడి సత్యనారాయణను కురుపాం మండలపరిషత్ కార్యాలయంలో సహాయకులుగా నియమించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. డా.అశోక్ కుమార్, డిప్యూటీ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్చరీ పోటీలలో పిఠాపురం భాష్యం విద్యార్థిని ప్రతిభ



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ సర్పవరం శ్రీ భావనారాయణ స్వామి గుడి దగ్గర విశ్రాంతి భవనంలో జరిగిన ఒకటవ ఓపెన్ జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలలో

అండర్ 9 విభాగంలో పిఠాపురం భాష్యం పాఠశాలకు చెందిన నాలుగో తరగతి విద్యార్థిని పోతుకూచి వైష్ణవి రజత పథకం సాధించిందని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోల్పర్తి వేణు గారు తెలియజేశారు.

రజత పథకం సాధించిన విద్యార్థినిని మరియు కోచ్ లక్ష్మణరావు గారిని విద్యాసంస్థల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ డైరెక్టర్ శ్రీ హనుమంతరావు జోనల్ ఇంచార్జ్ వి గోవిందరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ శ్రీ పోలుపర్తి వేణు ప్రైమరీ హెచ్ఎం అరుణ పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి రోజూ మజ్జిగ పంపిణీ



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మన వంతుగా ఏదో ఒక కార్యక్రమం చెయ్యాలనే ఉద్దేశంతో జీవీఎంసీ 10 వ వార్డు, రవీంద్రనగర్ లో గ ల సేవా స్ఫూర్తి భవన్ వద్ద సేవా స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి రోజూ మజ్జిగ పంపిణీ ప్రారంభించాం.

గురువారం నుంచి ప్రతిరోజూ ఒక పూట మజ్జిగ పంపిణీ, అనంతరం కూలింగ్ మెషిన్ ద్వారా చల్లని మంచి నీరు అందించే కార్యక్రమం ప్రారంభించాం. వేసవి వేడి తగ్గే వరకూ కొనసాగిస్తాం. వాటర్ కూలింగ్ మెషిన్ కు ఓం సాయిరాం కేటరింగ్ కాకి గంగ రాజు ఆర్థిక సాయం అందించారు. సేవా స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, సభ్యులు రవీంద్రనగర్ గ్రామ సంఘము పెద్దలు వి. శ్రీనివాస రావు,ఎంపీ పాత్రుడు సంఘ ప్రెసిడెంట్ సత్యనారాయణ, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గంగపుత్రులకు దిక్సూచి

**విజయనగరం:** గంగపుత్రుల జీవితాల్లో వెలుగురేఖలు విచ్చుకోనున్నాయి. ఆధునిక వసతులను సమకూర్చడం ద్వారా, మత్స్యకారుల జీవన భృతికి భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వీటిలో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణం మేలి మలుపుగా చెప్పవచ్చు. సుమారు రూ.23.73 కోట్ల ఖర్చుతో చింతపల్లి వద్ద నిర్మితమయ్యే ఈ ఫిష్ ల్యాండింగ్ సెంటర్ పనులను, మే 3వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభిస్తారు. ఈ జెట్టీ నిర్మాణం పూర్తయితే మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెరగడమే కాకుండా, నాణ్యమైన మత్స్య ఉత్పత్తులు జిల్లా ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. పర్యాటక పరంగా కూడా చింతపల్లి ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.

**6 ఎకరాల్లో ఫిష్ ల్యాండింగ్ సెంటర్**

జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో, పూసపాటిరేగ మండలంలోని చింతపల్లి సముద్ర తీరం వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్ (ఫ్లోటింగ్ జెట్టీ)ని నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయించింది. దీనికోసం ఇప్పటికే ఆరు ఎకరాల స్థలాన్ని గుర్తించారు. చింతపల్లితోపాటు చుట్టుప్రక్కల ప్రాంతంలోని తిప్పలవలస, మద్దూరు, కొత్తూరు, బర్రిపేట, నీలగెడ్డపేట, తమ్మయ్యపాలెం, పులిగెడ్డపాలెం, పతివాడ బర్రిపేట తదితర చోట్ల 16 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఉన్నాయి. వీటిలో అతిపెద్దదైన చింతపల్లి వద్ద ఈ ఫ్లోటింగ్ జెట్టీని నిర్మించాలని నిర్ణయించారు. దీనికి సుమారుగా రూ.23.73కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

**4 వేల మత్స్యకార కుటుంబాలకు మేలు**

జిల్లాలో సుమారు 21.44 కిలోమీటర్ల మేర సముద్ర తీరం ఉంది. చింతపల్లి వద్ద ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణం వల్ల సుమారు 4వేల మత్స్యకార కుటుంబాల్లోని 20 వేలమందికి మేలు జరుగుతుంది. జిల్లాలో గుర్తించబడిన 711 మోటరైజ్‌డ్ ఫిషింగ్ బోట్లు, 417 సంప్రదాయ పడవలు ఉన్నాయి. ఒక్క చింతపల్లి ప్రాంతంలోనే 487 మోటరైజ్‌డ్ ఫిషింగ్ క్రాఫ్ట్, 361 సంప్రదాయ పిషింగ్ బోట్లు ఉన్నాయి. రాష్ట్రంలో పూడిమడక తరువాత, చింతపల్లే రెండో పెద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌గా చెప్పవచ్చు. ఇక్కడ జెట్టీ నిర్మాణం వల్ల మత్స్యకారులు నిర్భయంగా సముద్రంలోకి వెళ్లే అవకాశం లభిస్తుంది. రాత్రీ పగలూ చేపల వేటకు వెళ్లొచ్చు. మత్స్యకారులు తాము వేటాడిన చేపలను సులువుగా ఒడ్డుకు చేర్చడానికి వీలు అవుతుంది. మేలైన మత్స్య ఉత్పత్తులు ప్రజలకు సరఫరా అవుతాయి. తుఫాన్ల లాంటి సమయంలో జెట్టీ వల్ల మత్స్యకారుల పడవలకు రక్షణ లభిస్తుంది. లంగరు వేసుకోవడం సులువు అవుతుంది.

**మత్స్యకారుల ప్రాణాలకు రక్షణ**

సముద్ర తీరం నుంచి కెరటాలను దాటుకొని సముద్రంలోకి ప్రవేశించడం అత్యంత ప్రమాదకరమైన ప్రక్రియ. అందుకే కెరటాలు దాటి వెళ్లడం పునర్జన్మతో పోలుస్తారు. ఈ సమయంలోనే ఎక్కువమంది మత్స్యకారులు ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతుంటారు. దీనికి భయపడి చాలామంది మత్స్యకారులు తమ వృత్తిని వదిలిపెట్టడం లేదా, జెట్టీ ఉన్న ప్రాంతానికి వలస వెళ్లిపోవడం జరుగుతోంది. విజయనగరం జిల్లాలో చేపలవేటలో అత్యంత నైపుణ్యం ఉన్న మత్స్యకారులు ఉన్నారు. వీరి నైపుణ్యానికి గొప్ప గుర్తింపు ఉంది. దేశంలో ఏ రాష్ట్రంలోకి వెళ్లినా, విజయనగరం జిల్లాకు చెందిన మత్స్యకారులు కనిపిస్తారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో పనిచేస్తున్న బోటు డ్రైవర్లలో సగం మంది విజయనగరం జిల్లాకు చెందినవారే కావడం గమనార్హం. జెట్టీ నిర్మాణం వల్ల వీరంతా తమ ప్రాంతాలకు తిరిగివచ్చి, ఇక్కడే తమ కులవృత్తిని



నిర్వహించుకొనే అవకాశం లభిస్తుంది. తద్వారా పురుషలతోపాటు మత్స్యకార మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు రెట్టింపవుతాయి.

**పర్యాటకపరంగా అభివృద్ధి**

చింతపల్లిలో జెట్టీ నిర్మాణం జరిగితే, పర్యాటక పరంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది. ఇప్పటికే చింతపల్లి బీచ్ జిల్లాలో ఏకైక సముద్రతీర సందర్శనీయ ప్రాంతంగా ఉంది. చింతపల్లి లైట్ హౌస్ కూడా నిత్యం సందర్శకులను ఆకర్షిస్తుంటుంది. ఇక్కడి కొండ సుమారు ఐదు కిలోమీటర్ల మేర సముద్రంలోకి పొడుచుకుపోయి ఉంటుంది. ఈ ప్రాంతంలో వందేళ్ల క్రితం మునిగిపోయిన పడవ అవశేషాలు ఇప్పటికీ కనబడతాయని మత్స్యకారులు చెబుతారు. పర్యాటక ప్రదేశంగా ఈ కొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు. అలాగే స్కూబా డైవింగ్ కు కూడా ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. భోగాపురం విమానాశ్రయానికి దగ్గర ప్రాంతం కావడంతో, జాతీయ రహదారి కూడా సమీపంలోనే ఉండటంతో, పర్యాటక కోణంలో కూడా చింతపల్లి బీచ్‌కు గొప్ప భవిష్యత్తు ఉందని చెప్పవచ్చు.

**మత్స్యకారుల బ్రతుకులు మారతాయి**

విజయనగరం జిల్లాలో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణం నిజంగా అద్భుతమైన ఆలోచన. ఇందుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిని జీవితాంతం రుణపడి ఉంటాం. ఈ జెట్టీ నిర్మాణం వల్ల మత్స్యకారుల బ్రతుకులు మారతాయి. మా ప్రాణాలకు రక్షణ లభిస్తుంది. ఉపాధి అవకాశాలు ఎన్నోరెట్లు పెరుగుతాయి. దశలవారీగా ఇక్కడ ఫిషింగ్ హార్బర్‌ను నిర్మిస్తే, మరింత ప్రయోజనం చేకూరుతుంది.

# ఏయూలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి, ఐఐటి ఢిల్లీ పూర్వ సంచాలకులు వి.ఎస్ రాజు ఏయూని సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవాలను రెండు వారాలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టుల ప్రగతిని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వయంగా వివరించారు. జాతీయ విశ్వవిద్యాలయాల స్థాయిలో ఏయూలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం పట్ల ఆచార్య వి.ఎస్ రాజు ఆనందం వ్యక్తం చేశారు.

తాను చదువుకున్న సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో మూడు సంవత్సరాల కాలానికి ఒక చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని వీసీ ప్రసాద రెడ్డిని కోరారు. అదే విధంగా విభాగంలో మౌళిక సదుపాయాలు, ప్రయోగశాలలు



పూర్తిస్థాయిలో ఆధునీకరించడానికి తాను సహకారం అందిస్తానన్నారు. అనంతరం సివిల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రత్యేక ప్రసంగం అందించారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి, డిఎస్‌టి పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ డి.ఆర్ ప్రసాద రాజు.ఆచార్య కె.రాజ గోపాల్, వై.వి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.ఎస్ రాజును వర్సిటీ తరపున వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.

# మహర్షి భగీరథుడు సహనానికి ప్రతిరూపం



**విజయనగరం:** మహర్షి భగీరథుడు పరోపకారానికి.. సహనానికి ప్రతిరూపం అని ఆయన చేసిన అకుంఠిత దీక్షలు కచ్చితంగా నేటితరం యువతలో స్ఫూర్తిని నింపుతాయని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ పేర్కొన్నారు. భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని వెనుకబడిన సంక్షేమ తరగతుల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్లో గురువారం వేడుకలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీఆర్వో ఎం. గణపతిరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు భగీరథుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భగీరథుడు ఎంత కష్టమైనా లెక్క చేయకుండా అనుకున్నది సాధించే తత్వం కలిగిన మనిషి అని అందుకే ఆయన మహర్షి అయ్యారని అన్నారు. ఆయన బాటలో మనం కూడా నడిచి పెట్టుకున్న లక్ష్యాలను అకుంఠిత దీక్షతో సాధించాలని పేర్కొన్నారు. నేటి తరం యువత మహనీయుల జీవిత విశేషాలను తెలుసుకోవాలని, వాటిలో కొన్నింటినైనా ఆచరించాలని హితవు పలికారు. అనుకున్న సాధించే వరకు విశ్రమించకుండా కఠోర శ్రమ చేసిన భగీరథ మహర్షిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డీఆర్వో, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యశోధనరావు, కార్పొరేషన్ ఈడీ పెంటోజీరావు, డీఎస్వో సుదర్శన్‌రావు, కలెక్టరేట్ ఏవో, బీసీ సంక్షేమ శాఖ ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సముద్ర రక్షణ పరికరాలు మరియు భద్రతపై శిక్షణా కార్యక్రమం

**విజయనగరం:** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ వారి ఆర్థిక సహకారంతో 30 మంది సముద్ర మత్స్యకారులకు "సముద్ర రక్షణ పరికరాలు మరియు భద్రత" పై 3 రోజులపాటు తేది 24.04.2023 నుండి 26.04.2023 వరకు స్థానిక ఫిష్ సీడ్ ఫారం, విజయనగరం నందు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ శిక్షణా కార్యక్రమంలో మూడవ రోజు అనగా 26.04.2023న మత్స్య శాఖ ఉప సంచాలకులు శ్రీమతి ఎం. నిర్మల కుమారి పాల్గొని, మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను మత్స్యకారుల సద్వినియోగం చేసుకొని లబ్ధిపొంది అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వారు సముద్రంలో చేపల వేటకు వెళ్ళేటప్పుడు ఉపయోగించాల్సిన రక్షణ పరికరాల గురుంచి తెలుసుకొని, తమ తమ గ్రామాలలో మిగిలిన ఇతర మత్స్యకారులకు తెలియాలని చెప్పారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సముద్ర మత్స్యకారులకు సముద్రంలో చేపల వేటకు వెళ్ళేటప్పుడు ఉపయోగించాల్సిన రక్షణ పరికరాల వివరాలు, వాటి వినియోగం మొదలగు




విషయాలపై సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్, నాటికల్ అండ్ ఇంజనీరింగ్ ట్రైనింగ్ యునిట్, విశాఖపట్నం నుండి వచ్చిన ప్రతినిధులు అవగాహన కల్పించడమైనది.

ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా మత్స్యాకార సహకర సంఘం అధ్యక్షులు బర్రి చిన్నప్పన్న, సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్, నాటికల్ అండ్ ఇంజనీరింగ్ ట్రైనింగ్ యునిట్, విశాఖపట్నం ప్రతినిధులు డా. ఎం.ఆర్. మహదేవ్ కొంకణి, అభిషేక్, నిశిత్, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి కుమారి యు. చాందిని, ఇతర మత్స్య శాఖ సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ నిర్మాణం వేగవంతం చేయండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీలను వేగవంతం చేసి లబ్ధిదారులకు అందించాలని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆనందపురం మండలం గిడిజాలలో నిర్మిస్తున్న ఫేజ్-II, ఫేజ్-III జగనన్న కాలనీలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్న కాలనీ నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫేజ్-IIలో నిర్మిస్తున్న మొత్తం 855 ఇండ్లలో 538 వివిధ దశలో ఉన్నాయని, 317 ఇండ్లకు గ్రౌండ్ లెవెల్ పనులు మొదలు పెట్టాలన్నారు. ఫేజ్-???లో 1390 ఇండ్లకు గాను 1325 ఇండ్లు ఇప్పటికే మొదలుపెట్టి వివిధ దశలో ఉన్నాయని, 65 ఇండ్లకు నిర్మాణం మొదలు పెట్టలేదని, అవి కూడా త్వరితగతిన మొదలు పెట్టాలని కమిషనర్ ఆదేశించారు.

అవసరమైతే అధనంగా కార్మికులను ఉపయోగించి పనులు వేగవంతం చేయాలని, సెంట్రింగ్ మెటీరియల్ ఎక్కువగా సిద్ధం చేసుకోవాలన్నారు. కాంట్రాక్టర్ కు కావలసిన మౌలిక వసతులు కల్పించాలని, ఐసిఐసిఐ బ్యాంక్ కు సంబంధించిన పెండింగులను పరిష్కరించాలని, ప్రతి ఇల్లు మ్యాపింగ్ జరగాలన్నారు. లే అవుట్ లలో ముఖ్యంగా మౌలిక



వసతులైన వార్డు కార్యదర్శుల కార్యాలయం, హాస్పిటల్, లైబ్రరీ తో పాటు రోడ్లు, కాలువలు, ప్రహరీ నిర్మాణం, వీధి లైట్లు లాంటివి కల్పించేందుకు అంచనాలు సిద్ధం చెయ్యమని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో జివిఎంసి ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పిడి(యుసిడి) పాపు నాయుడు, వీఎంఆర్డిఎ ప్రధాన ఇంజనీరు శివప్రసాద్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ల్ రికరింగు డిపాజిట్లు అనుమతించాలి

**విజయనగరం:** తపాల శాఖ ఏజెంట్ల ద్వారా పోస్టల్ రికరింగు డిపాజిట్లను ఏప్రిల్, 2023 మాసం నుండి నిలుపుదల చేయడంపట్ల పోస్టల్ ఆర్.డి. డిపాజిట్ ఖాతాదారులు చిప్పాడ ప్రభుదాస్, దామెర సత్యనారాయణరావు తదితరులు ఆందోళన వ్యక్తం చేసారు. తపాల శాఖ ఏజెంట్ల నుండి పోస్ట్ ల్ రికరింగు డిపాజిట్లు అనుమతించాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్ల క్రితం పోస్టల్ ఆర్.డి. ఏజెంట్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందని, దానిని కొనసాగించాలని కోరారు. పోస్టల్ ఆర్.డి. ఏజెంట్ల వ్యవస్థ వలన ఆర్.డి. ఖాతాదారులు ఆలస్యం లేకుండా క్రమం తప్పకుండా ప్రతి మాసం ఆర్.డి.లు చెల్లిస్తున్నారన్నారు. తపాల శాఖ ఏప్రిల్, 2023 మాసం నుండి ఏజెంట్ల నుండి పోస్టల్ ఆర్.డి.లు సేకరణ నిలుపుదల చేయడం అన్యాయమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు పొదుపును పోత్సాహిస్తూ పోస్టల్ ఆర్.డి. ఏజెంట్లు ఖాతాదారుల నుండి ప్రతి మాసం ఆర్.డి.లు సేకరించి తపాల శాఖలో జమ చేయుచున్నారని, ఆర్.డి.ల సేకరణ నిలుపుదల వలన ఖాతాదారులకు ఇబ్బందులు ఏర్పాడటమే కాకుండా ఆలస్య రుసుం క్రింద వడ్డీ కూడా చెల్లించవలసిన పరిస్థితి వస్తుందన్నారు. తపాల శాఖ ఏజెంట్ల ద్వారా ఆర్.డి.ల సేకరణపై తక్షణమే సరియైన నిర్ణయం ప్రకటించాలని ప్రకటనలో కోరారు.

# మీరు ఈ వేసవిలో ఐస్ వాటర్ లేదా కోల్డ్ వాటర్ తాగుతారా?



వేసవిలో అన్ని రిఫ్రిజిరేటర్లను వాటర్ క్యాన్లలో చల్లటి నీటితో ఉంచుతారు. వేసవిలో ఐస్ వాటర్ తాగడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది మరియు వేడిని తాత్కాలికంగా చల్లబరుస్తుంది.

ఎండలో తిరిగి ఇంటికి వచ్చి వెంటనే కోల్డ్ వాటర్ తాగితే మనస్సుకు ఉల్లాసం మరియు శరీరం ఉత్సాహంగా ఉంటుంది. వేసవిలో హైడ్రేటెడ్ గా ఉండటానికి, ప్రజలు రకరకాల పానీయాలు తీసుకుంటారు.

హైడ్రేటెడ్ గా ఉండటానికి కనీసం 8-10 గ్లాసుల నీరు త్రాగాలి. అయినప్పటికీ, సరైన ఉష్ణోగ్రత వద్ద నీరు త్రాగటం కూడా ముఖ్యం ఎందుకంటే ఇది మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. వేసవిలో వడదెబ్బ ప్రభావాలను తగ్గించడానికి చల్లని నీరు ఉత్తమమని నమ్ముతారు, ఇది వేడి నుండి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది, అయితే అదే సమయంలో శరీరానికి చాలా నష్టం కలిగిస్తుంది.

ఆయుర్వేదంలో చల్లటి నీరు ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా రిఫ్రిజిరేటర్ నుండి చల్లని నీటిని ఎల్లప్పుడూ నివారించండి. ఎండలో నుంచి బయటకు వచ్చిన తర్వాత చల్లని నీరు తాగడం, వ్యాయామం చేయడం లేదా తినడం వల్ల శరీరంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మీరు ఫ్రిజ్ నుండి చల్లటి నీటిని ఎందుకు నివారించాలో ఇక్కడ కొన్ని కారణాలు ఉన్నాయి.

జీర్ణక్రియను చెడుగా ప్రభావితం చేస్తుంది ఆయుర్వేదం ప్రకారం, చల్లటి నీరు లేదా పానీయాల వినియోగం అగ్ని అని పిలువబడే జీర్ణ అగ్నిని బలహీనపరుస్తుంది మరియు జీర్ణ ప్రక్రియను నిరోధిస్తుంది. జీర్ణక్రియ అనేది నోటి నుండి వేడిని ప్రారంభించి ప్రేగులలో ముగిసే ప్రక్రియల శ్రేణిని కలిగి ఉంటుంది. అలాగే, కొన్ని పరిశోధనలు చల్లటి నీరు రక్త నాళాలను కుదించవచ్చని మరియు జీర్ణ సమస్యలకు దారితీస్తుందని సూచిస్తున్నాయి.

గొంతు నొప్పికి కారణమవుతుంది రిఫ్రిజిరేటర్‌లోని చల్లటి నీటిని తాగడం వల్ల కఫం వస్తుంది, ఇది కొంతమందిలో శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుంది. దీని వల్ల గొంతునొప్పి, కఫం, గొంతు వాపు వంటి సమస్యలు వస్తాయి.

హృదయ స్పందన రేటును ప్రభావితం చేస్తుంది ఐస్ వాటర్ తాగడం వల్ల మీ శరీర హృదయ స్పందన రేటు తగ్గుతుంది. అధ్యయనాల ప్రకారం, రిఫ్రిజిరేటర్ నుండి బాగా గజిబిజిగా ఉండే నీటిని తాగడం ద్వారా వాగస్ నాడి ఉత్తేజితమవుతుంది. నరాలు శరీరం యొక్క అసంకల్పిత విధులను నియంత్రిస్తాయి. తక్కువ-ఉష్ణోగ్రత నీటి ప్రభావం నేరుగా వాగస్ నాడిపై ఉంటుంది, దీనివల్ల హృదయ స్పందన మందగిస్తుంది.

తలనొప్పికి కారణం కావచ్చు ఎండలోకి వెళ్లిన వెంటనే చల్లటి నీళ్లు తాగడం ప్రతి ఒక్కరికీ సాధారణం. చల్లటి నీరు త్రాగడం వల్ల మీ వెన్నెముకలోని అనేక నరాలు చల్లబడతాయి, ఇది మెదడును ప్రభావితం చేస్తుంది మరియు తలనొప్పికి దారితీస్తుంది. ఈ పరిస్థితి సైనస్ సమస్యలతో బాధపడేవారికి సమస్యను పెంచుతుంది.

బరువును పెంచుతుంది బరువు తగ్గాలనుకునే వారు చల్లటి నీళ్లకు దూరంగా ఉండాలి. చల్లటి నీరు శరీరంలో కొవ్వును కరిగించడాన్ని కష్టతరం చేస్తుంది. ఫ్రిజ్ వాటర్ శరీరంలోని కొవ్వును పటిష్టం చేస్తుంది, కొవ్వు తగ్గడం మరింత కష్టతరం చేస్తుంది మరియు బరువు తగ్గడం కష్టతరం చేస్తుంది.

# వేసవిలో ఖుస్ షర్బత్ తో ఖుషీ ఖుషీ.. ఈ పానకం గురించి మీకు తెలుసా ?



గ్రీన్ ఖుస్ షర్బత్ ఖుస్ సిరప్, చక్కెర, నీరు మరియు సిట్రిక్ యాసిడ్ సిరప్ నుండి తయారు చేయబడింది. ఇది ఖుస్ యొక్క సారాంశం నుండి దాని ఆకుపచ్చ రంగును పొందుతుంది, ఖుస్ గడ్డి (వట్టివేళ్లు) యొక్క మూలాల నుండి తయారైన మందపాటి సిరప్.

దీనిని తెలుగులో వట్టి వేళ్లు అంటారు.ఖుస్ షర్బత్ శీతలీకరణ లక్షణాలతో కూడినది ఇది వేసవిలో డీహైడ్రేషన్ తగ్గిస్తుంది మరియు వేసవిలో ఆదర్శవంతమైన పానీయం. ఈ సిరప్‌లో విటమిన్లు మరియు విటమిన్ ఎ, బి మరియు సి వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. దురదృష్టవశాత్తు, దీనికి ప్రోటీన్ లేదు. ఖుస్ యొక్క ప్రశాంతమైన ప్రభావాలు అన్ని రకాల వాపులను తగ్గించడంలో సహాయపడతాయి.

ప్రత్యేకంగా, ఇది రక్త ప్రసరణ మరియు నాడీ వ్యవస్థలలో మంటను తగ్గిస్తుంది. అదనంగా, ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మొటిమలను తొలగిస్తుంది, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు మనస్సును ప్రశాంతపరుస్తుంది. మీ దాహాన్ని తీర్చడంతోపాటు, మిమ్మల్ని హైడ్రేట్‌గా ఉంచడంతోపాటు, ఖుస్ షర్బత్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. ఈ వ్యాసంలో పూర్తిగా చూడవచ్చు.

రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది ఈ మొక్క యొక్క మూలాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి మరియు మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు మన అవయవాలు మరియు కణజాలాలను ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా రక్షిస్తాయి.

జింక్ సమృద్ధిగా ఉంటుంది ఖుస్‌లో గణనీయమైన మొత్తంలో జింక్ ఉంటుంది. ఇది మన శరీరంలో 300 కంటే ఎక్కువ ఎంజైమ్‌ల కార్యకలాపాలకు బాధ్యత వహించే ఖనిజం. జింక్ మన సహజ రక్షణ వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. కణ విభజనలో సహాయపడుతుంది. కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు గాయం నయం చేయడం వేగవంతం చేస్తుంది.

రక్త ప్రసరణకు మంచిది ఇనుము, మాంగనీస్ మరియు విటమిన్ B6 కాకుండా, మూలాలలో ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఖనిజాలు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో మరియు రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో క్రియాశీల పాత్ర పోషిస్తాయి.

ఖుస్ షర్బత్ కావలసినవి 60-70 గ్రాముల ఖుస్ గడ్డి లేదా వెటివర్ 5 కప్పుల నీరు లేదా 1 లీటరు నీరు 4 కప్పుల సేంద్రీయ చక్కెర

ఎలా చెయ్యాలి? ఖుస్ గడ్డి నుండి మూలాలను తొలగించండి. ఏదైనా మట్టి లేదా దుమ్ము రేణువులను తొలగించడానికి గడ్డిని పూర్తిగా విదిలించండి. గడ్డిని చిక్కనగా కట్ చేసి, బాగా కడిగి 12 గంటలు నీటిలో నానబెట్టాలి. తర్వాత వడకట్టి సేకరించండి. ఇప్పుడు రసంలో చక్కెర వేసి కలపాలి. రసాన్ని స్టవ్ మీద ఉంచండి మరియు చక్కెర కరిగిపోయే వరకు వేడి చేయాలి. సిరప్ చిక్కబడే వరకు మరికొన్ని నిమిషాలు ఉడకబెట్టడం కొనసాగించండి. వేడి సిరప్‌ను నేరుగా శుభ్రమైన గాజు కూజాలో వేయండి. ఒక మూతతో గట్టిగా కప్పి, గది ఉష్ణోగ్రత వద్ద చల్లబరచండి. చల్లారిన తర్వాత, ఖుస్ సిరప్‌ను ఫ్రిజ్‌లో ఉంచండి. తర్వాత్త ఖుస్ సిరప్‌ను నీటిలో కరిగించి తాగి ఆనందించండి. ఆ ఎఫెక్టే వేరు...మరి ఇంట్లో చేసుకోవడానికి ఆలస్యం ఎందుకు?

ఖుస్ మరియు గసగస మధ్య వ్యత్యాసం ఖుస్, లేదా సహజ వట్టివేళ్లు అనేది సుగంధ గడ్డి, దీనిని తరచుగా సౌందర్య సాధనాలు, వంటలు మొదలైన వాటిలో ఉపయోగిస్తారు. ఇంతలో, ఖుస్ లేదా గసగసాలు నల్లమందు మొక్క నుండి వస్తాయి మరియు వాటిని వంటలో ఉపయోగిస్తారు.

ఖుస్ లేదా వట్టివేళ్లు వేసవిలో ముఖ్యంగా మంచిది మరియు పిల్లలకు మంచి వేసవి పానీయం చేస్తుంది. దీని రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఎక్కువ.

# ఇంట్లో చపాతీ చేసేటప్పుడు లెక్కపెట్టకండి... ఎందుకో తెలుసా? 4 ముఖ్యమైన విషయాలు



భారతీయ వంటకాల్లో చపాతీకి చాలా ప్రాముఖ్యత ఉంది. మనమందరం రోజూ లేదా తరచుగా తినడానికి ఇష్టపడే వంటకం గురించి మనకు తెలియని అనేక రహస్యాలు మరియు వాస్తవాలు ఉన్నాయి. వాటిని తెలుసుకున్న తర్వాత చపాతిలో చాలా విషయాలు ఉన్నాయని మీరు ఆశ్చర్యపోతారు.

ఇంట్లో వాళ్లకు అనుగుణంగా చపాతీలు చేయడం మనందరికీ అలవాటు. ఆహారం మిగులకుండా ఉండేందుకు ఇలా చేస్తాం. అలాంటి పరిస్థితుల్లో ఇంట్లో ఉండే సభ్యులు కూడా చపాతీని లెక్కపెట్టుకుని తింటారు. కాబట్టి రొట్టె మిగిలి ఉండదు. మీరు ఈ ట్రిక్ని అనుసరిస్తుంటే, ముందుగా ఈ తప్పును చేయకండి.

ఇంట్లో వారు ఎంత మంది ఉన్నారో వారికి ఎన్ని చపాతీలు కావాలో అని లెక్కపెట్టి చెపాతీ చేయడం మీకు మరియు మీ కుటుంబానికి మంచిది కాదు. ఇది ఒక వ్యక్తి జీవితంపై చెడు ప్రభావాన్ని చూపు తుందని నమ్ముతారు. అంతే కాకుండా ఆరోగ్యానికి హానికరం అని కూడా నిరూపించబడినది. మీరు తెలుసుకోవలసిన చపాతీకి సంబంధించిన మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఈ కథనంలో ఉన్నాయి.

గోధుమ ధాన్యాలు సూర్య భగవానుడితో ముడిపడి ఉన్నందున, చపాతీలు చేసేటప్పుడు వాటిని లెక్కించకూడదని చెబుతారు. అధికంగా లెక్కించినట్లయితే, అది సూర్య భగవానుని అవమానించినట్లు మరియు ఇలా చేయడం వల్ల మీ జాతకంలో సూర్యుడు బలహీనుడవుతాడు. ఇలా చేయడం వల్ల కుటుంబంలో సుఖశాంతులకు భంగం కలుగుతుందని వాస్తు శాస్త్రంలో చెప్పబడినది.

మిగిలిపోయిన పిండితో చపాతీ చేయవద్దు మనం చపాతీని చేసినప్పుడు, ఎంతో కొంత పిండి మిగిలి ఉండవచ్చు. మరుసటి రోజు దాన్ని ఉపయోగించేందుకు రిఫ్రిజిరేటర్‌లో నిల్వచేస్తుంటాము. ఇలా మిగిలిపోయిన పిండితో చపాతీ చేస్తే రాహువుపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

రాహువు మీ జాతకంలో చెడు కోణాన్ని చూపుతున్నందున, అది మీపై మరియు మీ కుటుంబంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నమ్ముతారు. అందుకే ఫ్రిజ్‌లో ఉంచిన పిండితో చేసిన చపాతీని తినకూడదని అంటారు. అలాగే, హానికరమైన బ్యాక్టీరియాను ఉత్పత్తి చేసి పిండిలో పెరగడం ప్రారంభం అవుతుంది. ఇది వివిధ మార్గాల్లో శరీరానికి హాని కలిగిస్తుంది.

ఒక ప్లేట్‌లో 3 చపాతీలు పెట్టకూడద ఎందుకంటే? హిందూ విశ్వాసాల ప్రకారం, ఒక ప్లేట్‌లో 3 చపాతీలు కానీ, అంత కంటే ఎక్కువ వడ్డించకూడదు. ఎందుకంటే ఒక వ్యక్తి చనిపోయినప్పుడు అతనికి సంతాపదినం చేస్తారు. ఆ కర్మలో, మరణించినవారికి 3 చపాతీలు సమర్పిస్తారు. చనిపోయిన వారికి నివాళులర్పించేందుకు ప్లేట్‌లో 3 చపాతీలు వేస్తారు కాబట్టి, జీవించి ఉన్నవారికి ప్లేట్‌లో 3 చపాతీలు వేయకూడదని హిందూ విశ్వాసం.

మొదటి చపాతి ఆవుకి, చివరి రోటి కుక్కకు పెట్టాలి ఎందుకు? పితృ దోషం వల్ల జీవితంలో ఆర్థిక సమస్య, కుటుంబ సమస్య, మానసిక చంచలత్వం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ పితృ దోషం పోవాలంటే ముందుగా ఆవుకి చపాతీ ఇవ్వాలి. అలాగే, చివరి చపాతి కుక్కకు ఇవ్వాలి. ఎందుకంటే ఇది ఆ వ్యక్తిలో సంక్లిష్టతలను మరియు శత్రుత్వ భయాన్ని తొలగించుకోవడానికి సహాయపడుతుంది.

రోజుకి అదనపు చపాతీ 'అతిథులు దేవుడిలాంటివారు' అనేది భారతదేశంలో ఒక భావన. మనం వారిని మోసం చేయకుండా ఉండాలి. కాబట్టి, మీరు చపాతీలు చేసినప్పుడల్లా, మీ ఇంటి వద్దకు వచ్చే తెలియని అతిథుల కోసం ఎల్లప్పుడూ 2-4 అదనంగా చేయండి. ఇది మన సంప్రదాయ పద్ధతి. ఇక నుంచి రోజు చపాతీల కంటే ఎక్కువ చేయండి.

# శ్రీమహా విష్ణువు మోహినీ అవతారం ఎందుకు ఎత్తాడు? ఈ రోజును ఎందుకు పండుగగా జరుపుకుంటారు



హిందూ క్యాలెండర్ ప్రకారం, వైశాఖ మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశి తిథిని మోహినీ ఏకాదశి అంటారు. విష్ణువు, తన స్త్రీ అవతారమైన మోహినీ రూపాన్ని ధరించిన రోజును పురస్కరించుకుని మోహినీ ఏకాదశిని హిందువులు జరుపుకుంటారు. మత విశ్వాసాల ప్రకారం, ఈ ఏకాదశి అన్ని పాపాలను, దుఃఖాలను నాశనం చేస్తుంది. సంపద, అదృష్టాన్ని తీసుకొస్తుంది.

మోహినీ ఏకాదశి రోజున శ్రీ హరి విష్ణువుని ఆచారాల ప్రకారం పూజిస్తారు. రాక్షసుల నుంచి విశ్వాన్ని రక్షించడానికి శ్రీమహావిష్ణువు ఈ రోజున మోహిని అవతారం ఎత్తాడని నమ్ముతారు. మోహినీ ఏకాదశి తిథిలు, శుభ ముహూర్తాలు, పూజ నియమాలు మరియు ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాం.

మోహినీ ఏకాదశి తిథి మరియు శుభసమయం 2023లో, మోహినీ ఏకాదశి మే మొదటి రోజున వస్తుంది. ఏకాదశి తిథి ఏప్రిల్ 30 రాత్రి 8:28 గంటలకు ప్రారంభమై మే 1 రాత్రి 10:09 గంటలకు ముగుస్తుంది. ఉదయ తిథి ప్రకారం జరుపుకునే మొదటి తిథి ఏకాదశి. సంవత్సరంలో 24 ఏకాదశి వ్రతాలలో అత్యంత శక్తివంతమైనది.

ఏకాదశి తిథి రోజున రెండు శుభ యోగాలు ఏర్పడుతున్నాయి - రవీ యోగం ఉదయం 5.41 నుండి సాయంత్రం 5.51 వరకు ఉంటుంది. మరియు, బ్రహ్మ ముహూర్తం నుండి రాత్రి 11:45 వరకు ధ్రువ యోగం ఉంటుంది.

**మోహినీ ఏకాదశి పూజ విధి:** మోహినీ ఏకాదశి వ్రతం కోసం పూజ మునుపటి రాత్రి నుండి ప్రారంభమవుతుంది. ఈ వ్రతాన్ని ఆచరించే వ్యక్తి తెల్లవారుజామున సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి . మీరు మీ శరీరానికి టిల్ లేదా నువ్వులు అంటుకొని స్వచ్ఛమైన నీటితో స్నానం చేయాలి. ఎర్రటి వస్త్రంతో కప్పబడిన కలశాన్ని ఉంచి విష్ణు పూజ విధి చేయండి, విష్ణువు మరియు శ్రీరాముడిని పూజించండి మరియు దీపం వెలిగించండి. పువ్వులు మరియు పండ్లను ప్రసాదంగా సమర్పించి, ఆపై వాటిని ఇతరులకు పంచండి. బ్రాహ్మణులకు మరియు పేదవారికి విరాళాలు ఇవ్వండి. మోహినీ ఏకాదశి వ్రతం రోజు రాత్రి కూడా ప్రజలు భజనలు పాడతారు. వ్యక్తిగతీకరించిన ప్రత్యక్ష విష్ణు పూజను నిర్వహించడం ద్వారా శాంతి మరియు శ్రేయస్సును పొందుతారు .

మోహినీ ఏకాదశిలో చేయకూడనివి వ్రతం రోజున అన్నం మరియు బార్లీ తినడం మానుకోండి ఎందుకంటే అది తప్పుగా పరిగణించబడుతుంది మరియు మీ మంచి పనులను నశిస్తుంది. ఈ రోజున బయటి ఆహారం ఖచ్చితంగా నిషేధించబడింది. మాంసం మరియు ఆల్కహాల్ అశుద్ధంగా పరిగణించబడతాయి మరియు తినడానికి అనుమతించబడవు. అలాగే, ఈ రోజున వెల్లుల్లి మరియు ఉల్లిపాయలకు దూరంగా ఉండాలి. కోపం మీ చెత్త శత్రువు. మోహినీ ఏకాదశి రోజున ఇది మిమ్మల్ని కలవరపెట్టవద్దు. ప్రజలు కూడా ఈ రోజు బ్రహ్మచర్య నియమాలను పాటిస్తారు.

మోహినీ ఏకాదశి ప్రాముఖ్యత పురాణాల ప్రకారం, సముద్రపు మకరందంపై దేవతలు మరియు రాక్షసుల మధ్య భీకర యుద్ధం జరిగింది. మొదట అసురులు బలవంతంగా అమృత భాండాగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే అసురులు అమృతం తిని అమరత్వం పొందితే, మొత్తం సృష్టి ముందు పెను ప్రమాదం పొంచి ఉంది. కాబట్టి, అసురుల నుండి విశ్వాన్ని రక్షించడానికి శ్రీ విష్ణువు మోహినీ రూపాన్ని ధరించాడు మరియు అసురులను తన మాయలో చిక్కుకున్నాడు. ఆ సమయంలో దేవతలు అమృతాన్ని సేవించారు. ఫలితంగా దేవతలందరూ అమరత్వాన్ని పొందారు. ఈ మోహిని రూపాన్ని చూసి సాక్షాత్తు పరమశివుని మనసే చలించిపోయిందనీ... అలా ఆ హరిహరులకు జన్మించినవాడే అయ్యప్పస్వామి అనీ చెబుతారు.

విష్ణువు మోహినీ అవతారం ఎత్తిన రోజు వైశాఖ మాసం శుక్లపక్ష ఏకాదశి తిథి అని నమ్ముతారు. అందుకే ఈ రోజును మోహినీ ఏకాదశి అంటారు. మోహినీ ఏకాదశి వ్రతాలను ఆచరించడం వల్ల అదృష్టం పెరుగుతుందని, అనంతమైన అందం మరియు మంచి తెలివితేటలు లభిస్తాయని నమ్ముతారు.

హైందవ కాలమానంలో ప్రతి ఏకాదశి తిథీ విశిష్టమే. పౌర్ణమికి ముందు వచ్చే శుక్లపక్ష ఏకాదశి అయినా, అమావాస్యకి ముందుగా వచ్చే బహుళపక్ష ఏకాదశి అయినా... ప్రతి ఏకాదశి రోజూ ఏదో ఒక ప్రత్యేకత ఉండి తీరుతుంది.

# తియ్యటి బొప్పాయి పండును ఎలా గుర్తించాలి !!



బొప్పాయి పండును చూడగానే అది రుచిగా ఉందో లేదో. దాని తొక్క రంగులు చూసి చెప్పెయ్యవచ్చు. సాధారణంగా పసుపుపచ్చ రంగులో ఉండే బొప్పాయి పండు బాగా పండిన కాయగా గుర్తించవచ్చు. బాగా పండిన కాయ రంగు మారి ఉంటుంది. అలాంటి బొప్పాయి కాయలే తీయగా ఉంటాయి. సాధారణంగా బొప్పాయి కాయలు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఇవి పచ్చి బొప్పాయి కాయలుగా గుర్తిస్తారు.

కానీ ఈ మధ్యకాలంలో కొంతమంది వివిధ రసాయనాలు కృత్రిమంగా పండ్లను మగ పెట్టాలని చూస్తున్నారు. దీనిలో ఆ పండ్లు రంగు మారుతాయి తప్ప లోపల సరిగా పండవు. పైగా రుచి కూడా సరిగ్గా ఉండదు. బొప్పాయి విషయంలో కూడా అలాంటి ప్రయోగాలే చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంచి రుచి ఉన్న బొప్పాయి పండును ఎలా గుర్తించాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

బొప్పాయి పండును గుర్తించాలంటే ముందుగా బొప్పాయి పండు రంగును చూడాల్సి ఉంటుంది. దాని రంగు పసుపు పచ్చ రంగులో ఉన్నట్లయితే, మంచి రుచికరమైన పండుగా గుర్తించాలి. అయితే బొప్పాయి పండును ముట్టుకోగానే మెత్తగా గుజ్జులా ఉంటే మాత్రం అది కృత్రిమంగా పండిందిగా గుర్తించాలి. అలా కాకుండా బొప్పాయి పండు రంగు పసుపచ్చగా ఉంటూనే దాని చర్మం కాస్త గట్టిగా ఉంటే సహజంగా పండిన బొప్పాయి పండుగా గుర్తించాల్సి ఉంటుంది.

కృత్రిమ రసాయనాలతో పండ్లను పండిస్తే అవి మన ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అరటి పళ్ళు మామిడి పళ్ళు ఇతర పళ్ళను మగ్గపెట్టేందుకు కార్బైడ్ అనే రసాయనాన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఇలాంటి హానికరమైన రసాయనాలను వినియోగిస్తే కడుపులో అల్సర్లు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు కృత్రిమ రసాయనాలతో పండ్లను పండిస్తే క్యాన్సర్ వంటి రోగాలు సైతం వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అయితే పళ్ళను మగ్గ పెట్టుకోవడానికి సహజ సిద్ధమైనటువంటి పద్ధతులే మంచివని రైతులు చెబుతున్నారు. రసాయనాలు కాకుండా ఇంట్లోనే పచ్చి పళ్ళను బియ్యం సంచులు గోనె సంచులు వరిగడ్డిలో మగ్గబెట్టడం ద్వారా సహజ పద్ధతుల్లో పళ్ళను మగ్గపెట్టవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా ఎలాంటి రసాయనాలు లేకుండా పళ్ళు సహజంగానే పండుతాయి అని చెబుతున్నారు.

అంతేకాదు పళ్ళను పండబెట్టడానికి మగబెట్టడానికి వీలైతే నిమ్మకాయలు టమాటా పండ్లు ఉంచడం ద్వారా సహజ పద్ధతుల్లో పండ్లు మగ్గుతాయని సూచిస్తున్నారు. అయితే బయట మార్కెట్లలో పండ్లను మగ్గ పెట్టడానికి హానికరమైనటువంటి రసాయనాలను వాడుతున్నారు. మీరు కనుక ఎక్కడైనా హానికరమైన రసాయనాలు వాడినట్లు గమనిస్తే వెంటనే ఆయా ప్రభుత్వ శాఖలకు ఫిర్యాదు చేయడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడే వీలుంది. ప్రభుత్వం కార్బైడ్ ద్వారా పళ్ళను మగ్గబెట్టడాన్ని నిషేధించింది.

మీరు సహజ సిద్ధమైనటువంటి పండ్లను తినాలని ఉంటే గ్రామాల్లోని తోటలకు వెళ్లి అక్కడి నుంచి పళ్ళను తెచ్చుకొని ఇంటివద్దయం మగ్గపెట్టుకొని తినడం ద్వారా మీకు ఎలాంటి హానికరమైనటువంటి రసాయనాలు లేకుండా పండిన పండ్లను తినే అవకాశం లభిస్తుంది తద్వారా మీ ఆరోగ్యం కూడా పాడు అవ్వకుండా కాపాడుకోవచ్చు.

## మన ఆరోగ్యానికి నల్ల ద్రాక్ష మంచిదా



ద్రాక్ష అటువంటి పండు, ఇది అన్ని వయసుల వారికి చాలా ఇష్టం. ఈ పండు రుచికరమైనది మాత్రమే కాదు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి అవసరమైన పోషకాలను కూడా కలిగి ఉంటుంది. పచ్చి ద్రాక్ష వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలుసు, అయితే నల్ల ద్రాక్ష వల్ల కలిగే ప్రయోజనాలను మీరు ఎప్పుడైనా గమనించారా? పచ్చి ద్రాక్ష ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందా లేక నల్ల ద్రాక్షపండులా అని చాలా మంది అయోమయం చెందుతారు.

**నల్ల ద్రాక్ష:** నల్ల ద్రాక్షను కాంకర్డ్ ద్రాక్ష అని కూడా అంటారు. అవి రుచిలో చాలా తీపిగా ఉంటాయి. వీటిని సాధారణంగా జామ్, ద్రాక్ష రసం, వైన్ తయారు చేయడానికి ఉపయోగిస్తారు. కాంకర్డ్ ద్రాక్షలో రెస్వెరాట్రాల్‌తో సహా యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. రెస్వెరాట్రాల్ దాని యాంటీ కార్సినోజెనిక్ ,యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో రెస్వెరాట్రాల్ సహాయపడుతుందని కూడా చెప్పబడింది.

కాంకర్డ్ ద్రాక్ష విటమిన్ సి, విటమిన్ కె , ఫైబర్ మంచి మూలంగా పరిగణించబడుతుంది. వీటిలో క్యాలరీలు కూడా తక్కువే. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి నల్ల ద్రాక్ష ఉపయోగపడటానికి ఇదే కారణం. అదనంగా, నల్ల ద్రాక్షలో ఫ్రక్టోజ్ అనే సహజ చక్కెర ఉంటుంది. ఈ చక్కెర డయాబెటిక్ పేషెంట్లలో షుగర్ స్పైక్‌ని కలిగించదు. శరీరానికి శక్తిని కూడా అందిస్తుంది.

**ఆకుపచ్చ ద్రాక్ష:** ఆకుపచ్చ ద్రాక్షను సాధారణంగా ద్రాక్ష రసం, వైన్, ఎండుద్రాక్షలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. విటమిన్ సి, విటమిన్ కెతో పాటు, ఫైబర్, పొటాషియం కూడా వీటిలో పుష్కలంగా లభిస్తాయి. ఇది మాత్రమే కాదు, ఆకుపచ్చ ద్రాక్ష ఫ్లేవనాయిడ్లతో సహా అనేక యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ కార్సినోజెనిక్ లక్షణాలు ఉన్నాయని తెలిసింది. ఆకుపచ్చ ద్రాక్షలో కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి.

# అనకాపల్లి నూకాంబిక అమ్మవారు ట్రస్టుబోర్డు నియామకానికి సమగ్ర ఉత్తర్వు జారీ చేయాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నూకాంబికా అమ్మవారి దేవస్థానం ట్రస్టు బోర్డు నియమకానికి మొక్కుబడి ప్రకటన కాకుండా పూర్తి వివరాలతో సమగ్ర ఉత్తర్వును ప్రభుత్వం విడుదల చేయాలని పబ్లిక్ ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్, సమాచార హక్కు, వినియోగదారుల రక్షణ చట్టాల ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ట్రస్టు బోర్డు నియామకం కోసం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వు (నెం. ఎ1/396/2023 తేది : 25-4-2023) అసంపూర్తిగా, ఆక్షేపనీయంగా ఉందని విమర్శించారు. ఈ మేరకు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్‌లకు వ్రాసిన లేఖను గురువారం ఆయన మీడియాకు విడుదల చేశారు. ఏటా రూ. 4 కోట్లు ఆదాయం సమకూరుతున్న దేవస్థానానికి ట్రస్టు బోర్డును నియమించాలని ఏడాదిగా ఆర్టీఐ చట్టం (కేసు నెం. 19032/ఎస్ఐసీ-ఆర్ఎస్ఆర్/2022) ద్వారా చేసిన పోరాట ఫలితంగా ఎట్టకేలకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం హర్షనీయమన్నారు. అయితే తాజాగా వెలువడిన ఉత్తర్వులో ట్రస్టు బోర్డు సభ్యుల సంఖ్య, అర్హతలు, రిజర్వేషన్లు, దరఖాస్తు నమూనా, చిరునామా తదితర వివరాలు లేకుండా మొక్కుబడిగా ప్రకటన జారీ చేయడం సిగ్గుచేటన్నారు. ఉద్దేశపూర్వకంగా సాంకేతిక సమస్యలు సృష్టించి ట్రస్టు బోర్డును నియమించకుండా కాలయాపన చేసే దురుద్దేశంతో జారీ చేసిన ఉత్తర్వులా ఉందని వెంకటరమణ అనుమానం వ్యక్తం చేశారు.

ఆచార వ్యవహారాలు, ఆగమశాస్త్రంపై అవగాహన ఉన్న అర్హులను మాత్రమే ధర్మకర్తలుగా నియమించాలని ఆయన కోరారు. దేవాదాయ, ధర్మాదాయ చట్టం 30/1987లోని సెక్షన్లు 13, 15, 17, 18, సవరణ చట్టం 8/2014, 31/2019, ప్రభుత్వ సర్క్యులర్లు (నెం.42 తేది : 8-12-2001) కు విరుద్ధంగా జరిగిన ట్రస్టు బోర్డు సిఫార్సులు, నియామకాలకు సంబంధిత అధికారుల ను బాధ్యులుగా చేయాలని వెంకటరమణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి 10 దేవస్థానాల్లో ఒకటిగా, ఆదాయం ప్రాతిపాదికన 6-ఎ2 దేవస్థానంగా గుర్తింపు పొందిన శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానానికి గత ఎనిమిదేళ్లుగా ట్రస్టు బోర్డు నియామకానికి నోచుకోకపోవడం 'స్థానిక' పాలకుల వైఫల్యమని ఆయన దుయ్యబట్టారు. 2019లో ట్రస్టు బోర్డు నియామకం కోసం ప్రభుత్వ ఉత్తర్వు (ఆర్టీ నెం. 986 రెవిన్యూ (ఎండోమెంట్స్-11) డిపార్టుమెంట్ తేది : 30-9-2019) ప్రకారం స్వీకరించిన దరఖాస్తులు ఏమైనట్లు ఆయన నిలదీశారు. భక్తుల ఆదాయంతో నడుస్తున్న దేవస్థానాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, అధికారులు జీతాలు పొందుతూ ట్రస్టు బోర్డును నియమించకుండా జాప్యం చేస్తున్నారని, తక్షణం జోక్యం చేసుకోవాలని కాండ్రేగుల వెంకటరమణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన రిజిస్ట్రార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(ఏయూ ఎస్ఐబి)లో జరుగుతున్న మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్ష కేంద్రాన్ని రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ గురువారం ఉదయం తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పటిష్ట విధానంలో పరీక్షల నిర్వహణ పట్ల అధికారులను అభినందించారు. అనంతరం ఏయూ సిబ్‌లో ఏర్పాటు చేసిన గ్రంధాలయాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న పుస్తకాలను తనిఖీ చేశారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్ఠానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052





VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488